
# మరువగలనా మాతృభూమి!

ఆంగ్లమూలం: ఆర్థర్ సి క్లార్క్ అనువాదం: రాపేటి రామకృష్ణారావు



**మార్విన్ పదేళ్లకుర్రాడు. వాళ్లతండ్రి రెక్కపట్టుకుని ఆ పెద్దవరండా గుండా నడిపించుకుని వెళుతున్నాడు. విద్యుచ్ఛక్తిని పుట్టిస్తున్న జనరేటర్లు చేస్తున్న శబ్దాలు ప్రతిధ్వనిస్తున్నాయి. అడ్మినిస్ట్రేషన్ భవనాన్ని దాటి ఏపుగా పెరుగుతున్న పచ్చని వ్యవసాయభూముల్ని చేరుకున్నారు. మార్విన్‌కి పచ్చనిచెట్లున్న ఈ ప్రాంతం అంటే ఎంతో ఇష్టం. ఆ మొక్కలు ప్లాస్టిక్ గొట్టాలనుంచి కొనలు చిగుళ్లు సూర్యరశ్మివేపు పెరుగుతూ ఆ ప్లాస్టిక్ కవచాన్నిదాటి కాంతిని అందుకోవాలని చేసే ప్రయత్నం ఆ బాబుకి ఎంతో ముచ్చటగొలుపుతూ ఉంటుంది.**

సజీవచైతన్యం ఆ పరిసరాలలో కనిపించి గుండెల్ని తాకుతుంది. పీలుస్తున్నగాలిలో సర్వ సుగంధ పరిమళాలున్నా కాస్త ఓజోను ప్రాణవాయువు ఉనికి కనిపిస్తూనే ఉంది. మార్విన్‌కి మరి కాస్తసేపు ఆ ప్రాంతంలోనే ఉండాలనివుంది. కాని వాళ్ల నాన్నగారు ఆగరు. అలాగ పోయి పోయి వేధశాల ముఖద్వారాన్ని చేరుకున్నారు. దానిని మార్విన్ ఎప్పుడూ చూడలేదు. అయినా వాళ్లు ఆగలేదు. మార్విన్ తాను ఎప్పుడూ చూసి ఎరగని ఆరుబయటి ప్రదేశానికి మొదటిసారి వెళుతూఉండడంవల్ల కలిగిన సరదా ముందుకి నడిపిస్తున్నది.

బయటికి వెళ్లడానికి వినియోగించే ఓ డజను వాహనాలు అక్కడున్నాయి. పెద్ద మందంగల బెలూన్ టైర్లు, పైన గాలికూడా తప్పించుకోలేని ప్రెషరైజ్డ్ గోళాకారపు గాజుమూతలతో సర్వీసింగు స్టేషనులో వున్నాయి. అప్పటికే వాళ్లకోసం ఓ స్కౌట్ కారు వృత్తాకారపు ఎయిర్‌లాక్ ద్వారం దగ్గర ఎదురుచూస్తున్నది. మార్విన్ ముందుగా తనకి నిర్దేశించిన సీటులో కూర్చున్నాడు. వాళ్ల నాన్నగారు మోటారుని ఆన్‌చేసి పేనల్ మీది కంట్రోలు మీటర్స్‌ని పరీక్షించాడు. లోపలి లాక్‌ద్వారం తెరుచుకుంది. వాళ్లకారు వెళ్లగానే వెంటనే మూసుకుపోయింది. కారు ఆరుబయటికి వెళ్లడానికి మరో ద్వారం వుంది. అదింకా మూసుకునే వుంది. ఈలోగా ఎయిర్ పంప్స్ పనిచేస్తున్న ధ్వని. ఎయిర్‌లాక్‌లోని గాలిని లోపలికి పంప్ చేశాయి. రానురాను గాలి ఒత్తిడి శూన్యానికి పడిపోయింది. సంపూర్ణ శూన్యం ఏర్పడగానే బయటితలుపు తెరుచుకుంది. అంతే. బయట తనెన్నడూ చూడని విశాల విశ్వం కనిపించింది.

అదివరకు మార్విన్ బయటి విశ్వాన్ని ఫోటోల లోనే చూశాడు. ఎన్నో వందలమార్లు టెలివిజన్ తెరలమీద చూశాడు. అదే దృశ్యం ఇప్పుడు కళ్లకెదురుగా కనిపించింది. తరువాత ఎంతో మెల్లగా కళ్లుచెదిరే కాంతితో సూర్యోదయం నల్లని ఆకాశం మీద అయింది. మినుకు మినుకుమనే చుక్కలని "చిన్నప్పుడెప్పుడో ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్" అనే పద్యం చదివాడు. చిన్నచుక్కలు కూడా ప్రకాశవంతంగానే వున్నాయి. ట్వింక్లింగ్ లేనేలేదు. ఆ పద్యమెవడు రాశాడో వాడిమొహం.

ఇక చుక్కల సంగతి వదిలి చుట్టూవున్న నేలని పరికించాడు. వాళ్ల వాహనం బయలుదేరింది. గంటకి వందమైళ్ల వేగం అందుకుంది. బెలూన్ టైర్ల వెనకనుంచి దుమ్ము లేస్తున్నది. కాలనీ రానురాను నేలలోకి దిగిపోయి కనుమరుగైంది. కొన్ని నిముషాలపాటు దిగంతాలవేపు పరికించాడు. చుక్కలు వెలుగును చిమ్ముతున్నాయి. రానురాను కాలనీలోని ఎత్తైన డోమ్స్, రేడియో టవర్లు లోయలోకి దిగిపోతూ కనిపించడం మానేశాయి. అయినా మానవుడి ఉనికి తెలియజేసే గుర్తులు కనిపిస్తూనేవున్నాయి. ముఖ్యంగా ఓ మైలుదూరంలో ఓ గనిచుట్టూ నిర్మించబడిన కట్టడాలు మార్విన్‌కి కనిపిస్తూనే వున్నాయి. ఉండేవుడిగే ఆవిరిపొగలాంటివి కనిపించి మాయమైపోతున్నాయి. ఆ గని కూడా దూరమైపోయింది. నాన్నగారు అనుభవజ్ఞుడైన డ్రైవరులాగ వాహనాన్ని నడుపుతూవుంటే మార్విన్ పని మనసులో తను దేనినుంచో దూరమౌతున్న ఆలోచన. మరికొంతసేపటిలో మరో చదునైన నేలని చేరుకున్నారు. అక్కడ మరో కాలనీ నిర్మించబడి వుంది. అదంతా పల్లపుప్రాంతం కొంతదూరం దాకా ఎండ కనిపిస్తున్నది. ఆ తరవాత నేలని చీకటి మింగేసినట్లుగా కనిపిస్తున్నది. ఆ చీకటి పైన కనుచూపుమేరలో ఎన్నో గొయ్యిలు గుండ్రంగా కనిపిస్తున్నాయి. చుట్టూరా కొండలు, కనుమలు. కొండలకి ఓ ప్రక్కని నీరెండ ప్రతిఫలిస్తూవుంటే మరోప్రక్క నీడలు పరుచుకునివున్నాయి. నల్లని ఆకాశంలో ఎప్పటిలాగే చుక్కలు ఎంతో కాంతివంతంగా కనిపిస్తున్నాయి.

అంతకన్నాముందుకి మార్గంలేదు. కాని ఇంకా అనంతమైన నేల పరుచుకునే వుంటుంది. మార్విన్‌కి పిడికిళ్లు బిగిస్తున్నాయి. కారులాంటి ఆ వాహనం ముందుగా ఎగుచోటుని పూర్తిచేసి మళ్లీ క్రిందికి దిగడం ప్రారంభమైంది. ఆ త్రోవ మరో కొండ ఒడివేపు సాగిపోవడం కనిపించగానే అదే తమ గమ్యం అనుకుని నిశ్చింతగా వున్నాడు. ఆ త్రోవని ఎంతోమంది వెళ్లివుండాలి. లేకపోతే అంత నలిగివుండదు.

చీకట్లోకి వాహనం ప్రవేశించగానే రాత్రి అయిపోయింది. సూర్యుడు అస్త్రాద్రిలోకి కృంగిపోగానే కటికచీకటైపోయింది. రెండు సెర్చిలైట్లు వెనువెంటనే తమ వెలుగులు ప్రసరించాయి. నీలి తెలుపురంగు కాంతి ఆ రాళ్లమీద పడింది గనుక వేగాన్ని తగ్గించే అవసరం పడలేదు. అలాగ ఎన్నోగంటలు వాహనం ప్రయాణించింది. దూరంగా కొండశిఖరాలు దువ్వెనపళ్లు ఆకాశంలోని చుక్కల్ని దువ్వుతున్నట్లుగా కనిపించాయి.

కుడివేపుగా ముడతలు పడ్డచర్మం మీద దుమ్ము పేరుకుని ఉన్నట్లుంది. ఎడమవైపుకి చూస్తే ఆకాశాన్నంటే ప్రయత్నంలో ఉన్న మొనదేరిన కొండశిఖరాలున్న నేల. ఎదురుగా నున్న నేలలో నుంచి కూడా కొండ శిఖరాలు పొడుచుకొస్తున్నట్లే ఉన్నాయి. ఈ ప్రాంతాన్ని బహుశా మనిషి పరిశోధించినట్లు లేదు. అక్కడ ఎదురుగా ఒకశిథిలమైన రాకెట్ కంకాళం పడి ఉంది.

మార్విన్ కి ఈ కొండలకిక అంతమే లేదా అనిపించింది. ఎన్నో గంటల తరవాత చిన్న కనుముల శ్రేణిని చేరుకున్నారు. అప్పుడు ఎదురుగా ఏదో వింతైన నేల ఉన్నట్లుగా అర్థం చేసుకున్నాడు మార్విన్. వారికి కుడిదిశగా మళ్ళీ సూర్యుడు దర్శనమిచ్చాడు. కాని క్రింది లోయలో మాత్రం అంతా చీకటే ఆవరించుకుని ఉంది. అప్పుడు నున్నని సమతుల ప్రదేశం చేరుకున్నారు. అక్కడ సూర్యకాంతి ప్రతిఫలిస్తూ కనిపించింది.

వాహనంకేబిన్ లోని మోటార్లు ఆగాయి. వినిపిస్తున్న శబ్దం ఇంక కేవలం ప్రాణవాయువుని అందించడానికి పనిచేస్తున్న మోటారుదిమాత్రమే. వాహనం బయటి రేకుల వేడినిశూన్యం లాగేసుకుంది. దూరంగా భూవంకనుంచి వస్తున్న కాంతి ఆ ప్రాంతాన్ని బాజ్వల్లమానం చేసింది. మార్విన్ అంతకాంతిని ఏనాడూ చూడలేదు. కళ్ళు అంతకాంతికి అలవాటు పడటానికి కాస్త సమయం పట్టింది. తరవాత భూమిని దాని ఉపరితలాన్ని సముద్రాలను,ఖండాలను చూడగలిగాడు. చుట్టూ వాతావరణం నీలంగా కనిపించసాగింది. మధ్యలో అక్కడక్కడా తెల్లని మేఘాలు అంతదూరం నుంచి కూడా ధ్రువప్రాంతాలలోని మంచు ప్రతిఫలిస్తున్న కాంతికిరణాలు కనిపించసాగాయి.

ఎంతో అందంగా ఉంది. శూన్యప్రతిబంధాన్ని




ప్రొప్రయిటర్: ఇంతకు ముందు ఎక్కడ పనిచెశావు?
సర్వర్: చాలా హోటళ్ళలో పని చేశాన్సార్ -
ప్రొప్రయిటర్: సాక్ష్యమేమయినా వుందా?
సర్వర్: ఆ అక్కడ నుండి నేను కొట్టేసికొచ్చిన చెంచాలు, సాసర్లు .......

అవంతి
సికింద్రాబాద్

అధిగమించిదాటి వచ్చి తనహృదయాన్ని తాకి పిలుస్తున్నట్టుగా ఉంది. భూవంక కనిపిస్తున్న వెలుగులో తనకి తెలియని ఎన్ని అద్భుతాలో గదా. సూర్యాస్తమయం తరవాతి అరుణారుణ కాంతులు. సముద్రాల కెరటాలు తీరాల గల గుల కరాళ్ళని తాకి చేసే హోరు వర్షం కురిసేటప్పటి ధ్వని దానిలో తడిసినప్పుడుకలిగే ఆనందంతెల్లని మంచు ఆహో టీవీలో చూడడం వినడమే గాని ఎన్నడైనా చూశాడా.పూర్వపు హిస్టరీ పుస్తకాలలో చదవడం ఏవేవే గ్రంథాలు తిరగేసి చదివి తెలుసుకోవడం అంతే! అజ్ఞాతవాసపు బాధ మనసులో మొదిలింది.

వాళ్ళెందుకు రాలేదు? భూమి మీద కదుల్తూ కనిపించే మేఘాల క్రింద నిర్జీవ ప్రశాంతత మార్విన్ కళ్ళు ఇప్పుడు కాంతికి బాగా అలవాటుపడ్డాయి. భూమి మీది వెలుగు నీడల మధ్య వాతావరణం వలన కనిపించేప్రాంతంలో భూమిని ఆనాడు దహించిన మంటలింకా ఆరలేదు. ఆ అణువిస్ఫోటన తరవాతి ధార్మిక కిరణాల బీభత్సచాయలు రెండున్నర లక్షల మైళ్ళ దూరం నుంచి కూడా కనిపిస్తున్నాయి.

సప్త వర్ణాలతో ప్రభాసితమైన సజీవ వసుంధర ఇంకా మృత్యుగహ్వారాన్నే తెరిచి ఉంచింది. ఆ మరుగుతున్నలోహం, ఆ కాలుతున్న రాళ్ళు శాంతించి మళ్ళీ మృత్యుభావాల మీదసజీవ చైతన్య స్రవంతి ప్రవహించే దెన్నడో!

అప్పుడు మార్విన్‌కి అతనితండ్రి యదార్థాన్ని వివరించాడు. అదివరకు భూమి మీది విధ్వంసాన్ని కేవలం కాశీ మజిలీ కథల్లాగ మాత్రమే విన్నాడు. అయినా తనకి ఇంకా ఎన్నో అనుమానాలున్నాయి.

తను చూడని ఆప్రపంచాన్ని ఏ దుష్టశక్తులు నాశనం చేశాయో తాను చేస్తున్న ఈ కాలనీ ఒంటరి జీవితాన్ని ఎందుకు సాగించవలసి వచ్చిందో అర్థం కాని విషయం వివరించి చెప్పాడు. కొంతకాలం భూమి నుంచి సప్లై నౌకలు వచ్చే వనీ తమకి బహుమతిలాగా తినుభండారాలు వచ్చేవనీ అవీ ఆగిపోయాయనీ ఆతరవాత రేడియో స్టేషన్లు పంపే వార్తలు ఆగిపోయాయనీ చీకటిలో ప్రకాశిస్తూ దర్శనమిచ్చే విద్యుద్దీపాల కాంతి కూడా మాయమైందనీ చివరిగా కాలనీ వాసులందరూ ఒంటరిగా మిగిలిపోయాయనీ వివరించారు. ఇంకా భవిష్యత్తులో మానవుని సంతతి ఇక్కడేమిగిలి ఉందనీ చెప్పాడు.

తరవాత చంద్రతలం మీద ఎన్నో సంవత్సరాలు ఈనిర్జన నిర్జీవ ప్రపంచంలో బతకడానికి ఎన్నో బాధలు పడ్డాం. చివరికి జయించాం. దీనిని సజీవంగా మార్చాం. ఈచిన్న ఒయాసిస్ ని నిర్మించాం. ఇలా ఎంతోకాలం సాగదు. ఎంత మెషినరీ సాంకేతిక పరిజ్ఞానం నైపుణ్యం సైన్సు కూడా దీన్ని కొనసాగించలేవు.

మార్విన్ కి తండ్రి చెప్పిన విషయం అర్థమైంది. ఈ యాత్రా స్థలం యొక్క ప్రాముఖ్యత తెలిసింది. తానున్న ఆసుందర ప్రపంచంలోని నదీనదులతీరప్రాంతాలలో సంచరించేదెన్నడో కొండకొమ్ములపై తాకే ఉరుములమెరుపుల చూసే దెన్నడో. ఏదో ఒక రోజు అదిసాధ్యమేకావచ్చును.

కాని అదెన్నడు తన మనుమలైనా తమ తాతలను కన్న భూమిని తమ మాతృభూమినిచేరుకోగలరా. ఏనాటికి ఆ వాతావరణంలోని విషవాయువులు కాలుష్యరహితమవుతాయి. ఏనాటికి మండుతున్న ఆ మరుభూమి చల్లారి కలుషిత ఉపరితలాలు సముద్రగర్భంలో కలుస్తాయి. జీవహాని కలిగించగల ఆ విషాన్నిసముద్ర గర్భం జీర్ణించుకునేదెన్నడో.

అప్పుడు అప్పుడే ఈ నిరీక్షిస్తున్న వ్యోమనౌకలు నిప్పులు కక్కుతూ నింగికెగసి శూన్యవారధిని దాటి పుణ్యభూమికి పయనిస్తాయి. అది ఓ కల మాత్రమే. తనకి తనతండ్రి చెప్పిన కథ. తను తన కొడుకుకి చెపుతాడు. ఇదే స్థలానికి వాడిని తీసుకుని వస్తాడు. కాంతులీనే పుణ్యభూమిని చూపిస్తాడు.

మళ్ళీ వెనక్కి చూడలేదు. వాళ్ళ వాహనం కాలనీవేపు బయలుదేరింది. దిగంతాలలో అస్తమించే భూమిని చూసి తనుభరించలేడు. వారి వాహనం మళ్ళీ తమ అజ్ఞాతవాసం వేపు పయనించింది.

●